## శంకరమంచి సత్యం స్మారక కథల పోటీలో
## రు.1116 బహుమతి పొందిన ఏకైక రచన

# దాహం...దాహం...!


నాలుక పిడుచగట్టుకు పోయింది. ఒకప్పుడు దాహం తీర్చిన ఇదే నది కనుచూపు మేరలోకి పరుగెత్తిపోయింది. గొంతెండిపోతోంది. వచ్చి దాహం తీర్చిపొమ్మని వెనక్కి పిలుస్తున్నాను. కాని తిరిగి రాదు. నా పిలుపు వినిపించుకోదు. ఒకసారైనా తిరిగి చూడకుండా అలా పరువెత్తి పోతూనే వుంది ప్రవాహం.

అలసిపోయాను. ఇంకా పిలుస్తూనే వున్నాను. కనుక ఇంకా అలసి పోతూనే వున్నాను. ఈ నది తిరిగి చూడ దేం! తిరిగి చూడటం నది నైజలక్షణం కాదేమో! మరెందుకు పిలుస్తాను? రారమ్మని; దాహం తీర్చి పొమ్మని ఎందుకు ప్రాధేయపడ తాను? ఈ దాహపు బాధ అట్లాంటిదేమో!

దాహం...! ఒకప్పుడు నా దాహం తీర్చిన బాల్యం ఈ నదిలోనే కొట్టుకు పోయింది మరి తిరిగి రాకుండా! బాల్యం కొట్టుకు పోతూ పోతూ నాకు మిగిల్చిందేమిటి? చమ్కీ దండ! ఎన్నటికీ వాడిపోని జ్ఞాపకాల దండ!!

# చమ్కీ దండ

'స్వామి'



చేతిలో పట్టుకున్న నా దండకేసి మరోసారి అభిమానంగా చూసుకున్నాను. అలవాటు ప్రకారం మెల్లగా స్పృశించాను. అంతే...! కదిపింది దండను కాదు, పుట్టను! జ్ఞాపకాల పుట్టను!

దండ కదుల్తోంది. కదిలే దండలో కంపిస్తూ కదం తొక్కే కాంతి వృటాల విరుపులు! జిగేల్ జిగేల్ మంటూ తొక్కిసలాడే మెరుపులు! జ్ఞాపకాలు!!

చూస్తున్నాను. నదిలోకే తొంగిచూస్తున్నాను. అనుభవాలు ఏనాడో కొట్టుకు పోయాయి. కాని వాటి జ్ఞాపకాలు మాత్రం ఇంకా ఇంకా కొట్టుకొస్తూనే వున్నాయి. నల్లగా తెల్లగా మురికిగా వెత్తావెదారంగా గుట్టలు గుట్టలుగా కొట్టుకొచ్చే అన్ని జ్ఞాపకాల మధ్య నేను చప్పున పోల్చుకున్నది మా అమ్మ నీడనే!

ఆమె నవ్వుతోంది. నేను దెబ్బలు తగిలించుకుంటే ఓదార్చుతోంది. లాలిస్తోంది. ముద్దు చేస్తోంది. బువ్వ పెట్టి బుజ్జగించి బడికి పంపుతోంది. నన్ను తన వీపు మీద చాకలి మూట వేసుకొని పరువెత్తుతోంది, మా తోటవైపు! మా వెనుక నెత్తిమీద వద్దులు మోస్తూ అమ్మను అంటేసుకుంటానని పంతం పట్టి పరువెత్తుకొచ్చే అన్నయ్య! పైకి నవ్వుతున్నాడుకాని అమ్మ తన వీపు మీద నన్ను ఎక్కించుకోవడం చూసి బహుశ అసూయ పడుతూంటాడు.


అదిగో పాఠశాల ప్రార్థనా గీతం కొట్టుకొస్తోంది. ఆ గీతం మీద కొట్టుకొస్తున్నారు చిన్న నాటి స్నేహితులు శ్రీదేవి, పాపమ్మ, వాణి, జగ్గా...మేమంతా ఒక జట్టు. ఉష, సౌజన్య, శారద, సాంబ-మా ఎనిమీలు. ఇప్పుడు ఆ ఎనిమీల్ని కూడా ఎంత చూడబుద్ధి పుడుతోందో!

బొట్టుకు రెండు పుల్ల మామిడి కాయలు కొనుక్కొని, చీలికలు చేసి, వాటికి ఉప్పుకారం రాసుకుని చప్పరించుకుంటూ తింటున్నాం. కళ్ళు చిట్లించుకుంటూ ఒకరి ముఖం ఒకరు చూసుకుంటూ ఆ పులుపు రుచి ముఖాల్లో తెచ్చే మార్పుల్ని చూసి పడి పడి నవ్వుతున్నాం.

అవిగో కొట్టుకొస్తున్నాయ్...బాదం కాయలూ, నెమలి కన్నులూ, జీరంగులూ, సోవియెట్ భూమి, ఇతర పుస్తకాల నుంచి కత్తిరించుకున్న రకరకాల రంగు రంగుల బొమ్మలూ...టీచర్లు కొట్టుకొస్తున్నారు కథలు చెబుతూ పాటలు పాడిస్తూ వాళ్ళు ఊపుతున్న బెత్తాలు మా అల్లరి నవ్వుల పూలు పూస్తున్నాయి.

అలాగే చూస్తున్నాను నదిలోకి. దూరంగా

చూశాను. అదేదో జ్ఞాపకం అస్పష్టంగా కదులుతోంది. ఎంత సేపటికీ కొట్టుకు రావడం లేదు. ఆ వైపే దీక్షగా దేనినో పోల్చుకుంటున్నట్టు చూస్తున్నాను. ఆ కన్పించేది నిజం కావచ్చు. బహుశ అబద్ధమూ కావచ్చు. ఎంత పాత జ్ఞాపకమో మరి! నేను అమ్మ దగ్గర చన్ను చప్పరిస్తున్నాను. పాలు తాగుతూ మరో చన్నును నా చిన్ని చేతితో మెల్లిగా మెత్తగా తడుముతున్నాను. నా చేతి గోళ్ళు గుచ్చుకొంటూంటే ముచ్చట పడుతున్న అమ్మ




ఇంకా దూరాలకేసి చూపు తిప్పాను. కాని ఏమీ కన్పించలేదు. ఒక వేళ కన్పించి వుంటే మా అమ్మ నన్ను కనిన పురిటి గది కూడ కన్పించి, నా పురిటి కేకను కూడా వినగలిగే వాణ్ణేమో! బహుశ ఆ పురిటి కేక నుంచే మొదలు పెట్టి ప్రవహిస్తోందేమో ఈ నది కూడా!

దాహం! చీకూ చింతా లేని పాపం పుణ్యం తెలీని ఆ బాల్యం కోసం దాహం! మా తాతల కాలంలో ఆకాశం తలకు జానెడు ఎత్తులో వుండి, చేతులు చాస్తే తగిలే దంట అని బళ్ళో శీనుగాడు కాబోలు, కోతలు కోస్తే నమ్మేసి ఆ నీలి సౌందర్యపు కలల అలలపై తేలిపోయిన బాల్యం కోసం దాహం!! జ్ఞాపకాల దండ మెరిసే మెరుపుల్లోని తీక్ష్ణతకు నా శరీరం వడలిపోతోంది. ప్రాణం డస్సిపోతోంది. ఇంకా ఎన్నాళ్ళిలా కాచుకు కూర్చోవడం నది ఒడ్డున? ఈ జ్ఞాపకాల్లోంచి ఆనాటి బాల్యం మళ్ళీ కొట్టుకు రాదా?

అక్కడ ప్రవాహం మలుపు తిరిగే చోట కాలం ఒక పాటగా మారిపోతోంది. అది నా యవ్వనమే! ఇప్పుడు ఆ యవ్వనం కోసం దాహం!

కౌమారం! తెలియని కోర్కెలు బడబాగ్నులై రగిలి ముఖం మీద మొటిమలై పగిలితే సిగ్గు. గొంతులో మార్పు వచ్చి మూతి మీద మీసాలొస్తే సిగ్గు. ఛాతీలో నొప్పి వస్తోందని ఏడుస్తుంటే పెళ్ళి చేసుకుంటావా తగ్గిపోతుందని పెద్దవాళ్ళు పరిహాసాలాడుతూ గుంభనగా నవ్వుకుంటుంటే సిగ్గు. ఆడది కోరివచ్చి కౌగిట్లో చేరితే ఆమెను నిజానికి ఏం చేసుకోవాలో తెలియని ముగ్ధ వయస్సు కౌమారం.

యవ్వనం! పిట్టల వేట! దోస్తుల్తో కలిసి పువ్వుల మీదికి దండ యాత్రా స్పెషల్. మగపిల్లల ముద్దుల నుంచి కాపాడు కొంటున్న ఆడపిల్లల ముఖాలు. పౌడర్ అద్దుకొన్న నున్నటి చక్కటి ముఖాలు. తల్లి చాటు ముగ్ధలూ, పైట చాటు నెరజాణలూ కొట్టుకొస్తున్నారు.

కాటుక కన్ను! మరో రెండు కళ్ళను మంత్రించే చూపులు! పగడపు పెదవులు! అవి మరో రెండు పెదవుల్లో ఆవిష్కరించే చిరు నవ్వులు! ఉంగరాలు మార్చుకున్నట్టు ఆడ మగ మధ్య ఇచ్చి పుచ్చుకునే హృదయాలు.

తమని తాము చీల్చుకొని విడిపోతూ, సరికొత్తవిగా మారుతూ, మిసమిసలాడుతూ తొణికిసలాడే నవ యవ్వన జీవకణాలు! చర్మంలోంచి బైటికి తొంగి చూసే బంగారు మెరుగులు. రక్తంలో పుడుతున్న ప్రణయాగ్ని మంటలు. అన్నీ కొట్టుకొస్తున్నాయ్!

ప్రేమించు ప్రేమకై, ప్రేమించు ముక్తికై... మూర్ఖులు! జీవితాదర్శం ప్రేమ. జీవితానందం ప్రేమ. అంబరాన్ని చుంబించే భావం! ఆత్మ లోయల్లోకి కూల్చేసే అనుభవం. అన్ని జ్ఞాపకాలూ కొట్టుకొస్తున్నాయ్. వెనకా ముందూ ముందూ వెనకా నెట్టుకుంటూ తోసుకుంటూ కొట్టుకొస్తున్నాయ్.

దాహం! బిడియపు నవ్వు లొలకబోస్తూ, నిముషానికోమారు క్రాపును అరచేత్తో సర్దుకుంటూ, శరీర మంటే అందమూ ఆకర్షణ అనే నిరంతర స్పృహతో మత్తెక్కి ఊగుతూ, భవిష్యత్తు కలల్లో వరవరాల్లో మండే బలమైన జీవేచ్ఛతో స్పందించే ఆ యవ్వనం కోసం దాహం! ఆ యవ్వనం మళ్ళీ ఇదే నదిలో కొట్టుకొస్తుందని ఏదో ఆశ ఊరిస్తూనే వుంది.

అనుభవాల ప్రవాహంలో పడి కొట్టుకు పోతూ మిగిల్చిన చమ్కీ దండ మెరుస్తోంది. జ్ఞాపకం నుంచి



మళ్ళీ దాని తాలూకు అనుభ వంలోకి చేరిపోవాలనే ప్రయత్నాల్తో కొట్టుకు లాడుతున్నాను.

దాహం! అబ్బా! ఎడారి గుమ్మెతున్నట్లుగా భరించ లేని దాహం! ఆకాశం చినుకుల్ని చేరుకుంటోంది. ఈత చెట్టువి-కంటక పత్రాలు గొంతులోకి దిగబడి గరగర గుచ్చుకుంటున్నాయి. మెరుస్తోంది, మెరుస్తోంది, చమ్కా దండ మెరుస్తోంది. దాహం, దాహం అబ్బా అమ్మా దాహం! చమ్కా దండ కెలుకుతోంది, నా జ్ఞాపకాల్ని; కాదు కాదు నా దప్పికని!

ఎవరు తీరుస్తారీ దాహం! ఎవరు తీసేస్తారు నాకీ బాధని. ఈ దీనుడి కోసం ఏ దేవుడు దిగి వస్తాడు. ఏ మహానుభావుడు కరుణిస్తాడు? అతని మెప్పుకోసం ఎన్ని స్తోత్ర పాఠాలైనా చదవనా! ఈ దాహం తీరుస్తానంటే నిప్పుల మధ్య నుంచుని ఒంటికాలి మీదైనా సరే తపస్సు చేయనా!

"దేవా...దేవాధి దేవా!


ప్రభూ...నా జీవితేశ్వరా!

తండ్రీ...ఓ దయా సింధూ!" కేకలు వేస్తున్నాను. నది ఒడ్డున పడి దాహపు బాధతో మెలికలు తిరిగి పోతున్నాను. దిక్కులు పగిలేలా ఏడుస్తున్నాను.

కాస్సేపటికి 'ఆనందం...ఆనందం...' అంటూ ఎక్కడి నుంచో అరుపులు!

గుండె ఝల్లుమంది. చప్పున లేచి కూర్చున్నాను. ఎక్కడో వాన కురిసినందుకు సూచనగా వీస్తోన్న చల్లని గాలి. చుట్టూ చూశాను. 'ఎక్కడ? ఆనందమెక్కడ? నాక్కూడా కొంచెం ఇచ్చిపొండి. మీ పేరు చెప్పుకుని బతుకుతాను' అంటూ ఆర్తిగా అరిచాను. 'ఆనందం... ఆనందం...' అంటూ మళ్ళీ అవే అరుపులు. నదిలోకి పరీక్షగా చూశాను. ఆశ్చర్యం. ప్రవాహంలో మనిషి! తేలుతున్నాడు. ప్రవాహం పుడుతున్న దిశవైపు తలతిప్పి వెల్లకిలా పడుకుని చిన్న పిల్లాడిలా చేతులూ కాళ్ళూ తాటిస్తూ తేలుతున్నాడు. ఏదో అలౌకిక పారవశ్యంలో మునిగిపోయినట్లు సగం మూసినకళ్ళతో నవ్వుతున్నాడు. బాగా నెరిసిన గుబురు గడ్డమూ మీసాల లోంచి.

అవే కేకలు! 'ఆనందనందనందానంద' అంటూ అప్పుడప్పుడు ఎక్స్టసీ ఆఫ్ బ్లిస్‌తో తొట్రుపడుతున్న మాటలు! ఆ కేకల వెనుక అప్పుడే ఏదో కొత్తగా కనుక్కున్న ఉత్సాహం! ఆ కనుక్కున్న ఆనందం ఇక




MAM 86

## అబ్బ! ఎంత సుఖంగా

మైళ్ళ కొద్దీ మౌనాన్ని ఒళ్ళోకి లాక్కుని
చిక్కగా అల్లుకునే చీకటిని రగ్గులా కప్పుకుని
హోరుమనే ఆలోచనల నోరు మూయించి
మత్తు బిళ్ళల మంటల్లో సహగమనం చేయించి
"అబ్బ! ఎంత సుఖంగా నిద్ర పట్టిందంటే
అదీ ఓ సుఖమేనా?
రాతిని చీల్చి చూడు
ఆ సుఖమే రాయిలా పడుంటుంది
శవాన్ని తట్టి చూడు
ఆ సుఖమే వచ్చినంత అగుపిస్తుంది

తెగిపడి గింగిరులాడే ఎడమ రెక్కను
కుడి రెక్కతో నిమురుతూ
అంటుకున్న ఆ రక్తాన్ని ఆఘ్రాణించి
ఆగిపోయే శ్వాసను పొడిగిస్తూ
బండలా పైబడ్డ రాత్రిని
బెండులా పైపైకి ఎగరేస్తూ
బిగించిన పళ్ళ రంపంతో
దుఃఖాన్ని ముక్కలు ముక్కలుగా కోసేస్తూ
"అబ్బ ఎంత సుఖంగా నిద్ర వచ్చిందంటే
అదీ సుఖం

— డాక్టర్ సి. నారాయణరెడ్డి

ఎంతకాలం గడిచినా ఎప్పటికీ పారబడేది కాదు అనిపిస్తోంది.

మళ్ళీ అరిచాను. ' అయ్యా! ఇక్కడ! ఇక్కడే ఒడ్డు మీద నిలబడ్డాను. ఒక్కసారి రండి. దాహంతో చచ్చిపోతున్నాను. నన్ను కాపాడండి.' 'ఆనందం ఆనందం' అని అరుస్తూనే నావైపు చూశాడు. అతని అరుపుల మధ్య నా అరుపులు ఎలా విన్నాడో! వెల్లకిల పడుకుని సూర్య రశ్మికేసి తల తిప్పినవాడు బోర్లపడి ఈదుకుంటూ వస్తున్నాడు.. చేతులు కాళ్ళు ఆడిస్తూ చిన్న పిల్లాడిలా దోగాడుతున్నట్టు వస్తున్నాడు. ఎంత గజ ఈతగాడైనా నది ఒడిలో దోగాడే పసిపిల్లవాడే!


ఒడ్డును సమీపించి ఆగాడు. ఈదే ప్రయత్నం చెయ్యడు. అయినా కొట్టుకు పోడు. ఎంత విచిత్రం! దృఢమైన చూపులు నా గుండెకు కొక్కే వేసి లాగుతున్నట్లున్నాయి నదిలోకి. కాదు నాలోకి. చేతులు జోడించాను. నవ్వాడు. నేను చేసిన నమస్కారం నా హృదయంలోకే ఇంకిపోతున్నట్టు అనిపించి ఏదో హాయిని కలగజేసింది.

"ఈ దాహాన్ని తీర్చండి. దయచేసి మీ ఆనందాన్ని కొంచెం ఇప్పించండి. మీ మేలు జన్మజన్మలకీ మరచిపోలేను" అన్నాను భక్తితో. "జన్మల వరకూ ఆగేదెవరు? నీ దాహం తీరితే నాకేమిస్తావ్? ఇప్పుడే...ఈ క్షణమే!" అంటూ అడిగాడు ఖండితంగా. అతని గొంతులో కాఠిన్యం. కళ్ళలో వినోదం. అతను ఏమివ్వగలను. నా దాహాన్ని తీరుస్తానంటున్న ఈ మహానుభావుడికి చిరు కానుకగా నేనేమి ఇవ్వగలను? కాసేపు ఆలోచించాను.


నా బుర్రలో తళుక్కుమంటూ మెరిసింది. నా ప్రాణానికి ప్రాణమైన దండ. వమ్మీకాదండ! జ్ఞాపకాల దండ! అంతకంటె నా దగ్గర ఏముంది ఇవ్వడానికి. "ఇదిగో" అంటూ ఉత్సాహంగా బైటికి తీశాను. "చూడండి. ఈ దండ నా జీవితమంత విలువైంది. ఎంత గొప్పగా మెరుస్తోందో, ఈ కాంతి కంపనాలు ఎంత సమ్మోహ పరుస్తున్నాయో చూడండి. ఈ జ్ఞాపకాల దండ ఆసరాతోనే ఇంతకాలమూ ఈ ఒడ్డున బతకగలిగాను. లేకపోతే జీవితంలో రుచి చచ్చిపోయి ఎప్పుడో ఆత్మహత్య చేసికొని వుండేవాణ్ణి."

చప్పున ఆగాను. అతడు ఎందుకో గంభీరంగా లోతుగా చూస్తున్నాడు దండవైపు."నిజం నమ్మండి. ఈ దండకన్నా విలువైన కానుక ఇంకేం వుంటుంది?" అన్నాను. ఎకసక్కెంగా నవ్వాడు. "బాగా మెరుస్తుంది. సమ్మోహ పరుస్తుంది. ఎన్నటికీ వాడిపోనిది కూడా. ఔనా? నిజమే కావచ్చు. కాని మరి వాసనేదీ దీనికి?" అంటూ చప్పున అమాయకంగా ముఖం పెట్టాడు.

నా గుండె గుభేల్ మంది. హఠాత్తుగా అంతా తలకిందులయిపోయినట్టు అయింది. అతడు చివరగా అన్న ఆ ఒక్క మాటతో దండ గురించిన నా అహం కూకటి వేళ్ళతో కదిలి వణికి పోయింది. నా కళ్ళ ముంది

LOCATION PLAN (NOT TO SCALE)



RATNADEEPIKA APARTMENTS

### గృహ నిర్మాణంలో నూతన శకం

హైదరాబాదు నగరంలో మొదటిసారిగా సరసమైన ధరలో మహారాజులు కూడా నివసించుటకు అనువైన రీతిలో గృహ సముదాయాన్ని శ్రీ వై. శ్రీ రామచంద్రమూర్తి, సుప్రసిద్ధ సివిల్, స్ట్రక్చరల్ కంట్రాక్టరు మరియు శ్రీ ఎస్.ఎల్. చందర్‌రావు, ప్రముఖ కలప వ్యాపారి (N.R. లింగయ్య & సన్సు) తమ విస్తృత అనుభవంతో మరియు జపానులో ప్రాముఖ్యం పొందిన సరికొత్త హంగులతో నేటి మేటి కట్టడాలను తలదన్ను రీతిలో గృహ సముదాయమును నిర్మించ తలపెట్టినారు.

తమ నూతన భవన సముదాయము 'రత్నదీపిక'ను 4 అంతస్తులతో (ఒక బెడ్‌రూము మరియు 2 బెడ్‌రూమ్స్)అపార్టుమెంట్లను అనువైనరీతిలో కోరినవారి ఇష్టా స్వాతంత్ర్యంతో నిర్మించతలపెట్టినారు. ఈ భవన సముదాయము హైదరాబాదు నగర అభివృద్ధి సంస్థ (HUDA) వారిచే (రోడ్లు, డ్రైనేజి, నీటి సరఫరా మొదలగు సర్వ హంగులతో) అభివృద్ధి పరచబడి విజయవాడ నేషనల్ హైవేకి అతి సమీపములో సరూర్ నగర్ అపార్ట్‌మెంటు హౌసింగ్ కాంప్లెక్స్)లో నిర్మించబడుతున్నది. ఈ సముదాయం ఇతర నగర వాసులకు, పారిశ్రామిక వేత్తలకు అతిథి గృహములుగా కూడా అత్యంత అనుకూలమైనవి.

ఇతర వివరములు: వై.ఎస్.ఆర్. మూర్తి, 17-1-388/4, లక్ష్మీ నగరు కాలని, సైదాబాదు, హైదరాబాదు- 500 659 లేక ఎస్.ఎల్. చందర్‌రావు, N.R. లింగయ్య & సన్సు, 6-4-20, భోలక్‌పూర్, హైదరాబాదు- 500 380 నుండి పొందవచ్చును.

జల జల జారాయి కన్నీళ్ళు.

'చిరకాలపు జ్ఞాపకం కంటె క్షణంలో వికశించి వాడిపోయే అనుభవం ఎంత గొప్పది! వాడిపోకపోతే ఏం గొప్ప? అనుభవించడానికి వాసన వుండొద్దూ? స్పర్శ తగలొద్దూ?

'శవాన్ని ఎంతకాలం వుంచుకుంటారు ఇంట్లో? కాని జ్ఞాపకాన్ని ఏండ్లకు ఏండ్లు జీవితకాల మంతా వుంచేసుకుని మురగ బెట్టి కుళ్ళు కంపు కొట్టించుకుంటారు. ఎంత అవివేకం?' అతడు మాట్లాడటం లేదు. కాని నాకే ఇంకా ఏమిటేమిటో వింటున్నట్టుగా వుంది. నేనెప్పుడూ గమనించలేదు కానీ చమ్కీ దండ నిండా గతించిన కాలాన్ని నిలవ జేసుకున్న కుళ్ళు జ్ఞాపకాలే! కాని పైకి మాత్రం ఎంత ఆడంబరంగా మెరుస్తూ కనిపిస్తుంది! ఈ దండనేనా ఆ మహానుభావునికి అర్పించడం? ఎంత అల్పబుద్ధితో మాట్లాడాను! పశ్చాత్తాపంతో కుంగిపోయాను.

ఆనందం...ఆనందం...అంటూ అరుపులు వినిపించాయి. తలెత్తి చూస్తే అతను లేదు. కాని ఏవో మెరుపులు మాత్రం కన్పించాయి కళ్ళకి. ఆనందం ఆనందం అంటూ ఇప్పుడు ప్రవాహమే అరుస్తున్నట్టు వుంది. ప్రవాహంలో పడి చెత్తాచెదారం కొట్టుకు పోతోంది కాని విశ్వ వాతావరణంలోని విద్యుత్తును గాలం వేసి పడుతున్న ఆ అరుపులు మాత్రం కొట్టుకు పోవడం లేదు.

## ఆరుద్రకు అవార్డు

సంతకం అక్కరలేని కవి శ్రీ 'ఆరుద్ర'కు 'గురజాడ గురు పీఠం' అని వ్రాసిన సాహిత్య వ్యాసానికు 1987వ సంవత్సరపు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఈ అవార్డు పొందిన బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ ఆరుద్రకు ఒక రాగి ఫలకం, పదివేల రూపాయల నగదు బహూకరిస్తారు. ఆరుద్రకు ఆంధ్రజ్యోతి అభినందనలు!

అలాగే నిలబడ్డాను. సాయంత్రమైంది. అలాగే నిలబడ్డాను. రాత్రయింది. అలాగే నిలబడ్డాను. చంద్రుడొచ్చాడు కాని ప్రవాహంలో పడి కొట్టుకు పోనిది ఏదో గొంతెత్తి అరుస్తోంది. ఆనందం...ఆనందం అంటూ. అవును. ప్రవాహంలో పడి ఆ వెన్నెల కొట్టుకు పోదు. ఎన్ని అనుభవాలు వచ్చినా పోయినా వాటి రాక పోకలు ఏవీ పట్టకుండా నిశ్చలంగా అమాయకంగా వెలిగే ఉనికి మరెక్కడికి కొట్టుకు పోదు. కొట్టుకు పోవలసింది నేనే! నేనంటే నా జ్ఞాపకాల మొత్తమే!

దండను నదిలోకి విసిరి కొట్టాను. జ్ఞాపకాల్ని ప్రవాహానికి వప్పగించాను. దండ కొట్టుకు పోతోంది. జ్ఞాపకాలు కొట్టుకు పోతున్నాయి.

అమ్మ కొట్టుకు పోతోంది. అన్నయ్య కొట్టుకు పోతున్నాడు. స్నేహితులూ, శత్రువులూ, ఆప్తులూ, ప్రియురాళ్ళు అంతా కొట్టుకు పోతున్నారు. చిత్రం. కాపాడమని ఒక్కరూ అడగరు. వాళ్ళ ముఖాల్లో భయం లేదు. ఆందోళన లేదు.

అమ్మ నవ్వుతోంది. అన్నయ్య విసుక్కుంటున్నాడు. స్నేహితులు కబుర్లు చెబుతున్నారు. శత్రువులు పళ్ళు నూరుతున్నారు. ప్రియురాళ్ళు నవ్వుకళ్ళతో మాట్లాడుతున్నారు. ఆప్తులు తలలు పంకిస్తున్నారు. నాకు వారి మీదున్న భావాన్నే వాళ్ళు తమ ముఖాలపై ముద్రించుకుని, అట్లాగే జ్ఞాపకాలైపోయి కొట్టుకు పోతున్నారు.

కొట్టుకు పోతున్నాయ్! రంగూ రుచి వాసనలూ, ఉద్రేకాలు, ఉక్రోషాలు, అసహ్యాలు, అల్ప సంతోషాలు, అన్నిటి జ్ఞాపకాలు ప్రవాహంలో పడి దొర్లుకుంటూ కొట్టుకుపోతున్నాయ్!

చమ్కీదండ తునాతునకలైపోయి ప్రవాహపు జోరులో కలిసి కొట్టుకు పోయింది. ఇప్పుడు జ్ఞాపకాల అలజడి లేదు. దాహం అడగటానికి వేరే ఎవరూ లేరు.

ఎన్ని దశలు దాటినా, ఎన్ని మలుపులు తిరిగినా నదికి దాహం తీర్చే గుణం ఎన్నటికీ పొయ్యేది కాదు.

ఆనందం ఆనందం అంటూ ప్రవాహం అరుస్తూనే వుంది. ఒడ్డు మీద నుంచి దాహం ప్రవాహంలోకి దూకేసింది.


ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

కాపీలు కొట్టే విద్యార్థులు, ఇన్విజిలేటర్ల పై కత్తులు దూసి బెదిరించే స్టూడెంట్స్, బారులు, సినిమా హాల్స్, కాఫీ హోటళ్ళలో తింటూ, తాగుతూ కాలక్షేపం చేసే యువతరానికి గుణపాఠం 'మా మంచి మేస్టారు'.

పిల్లలు క్రమశిక్షణతో
నెల్ల శుభంబులను బొంది యొసగుదురనుచున్
దల్లియు దండ్రియునై వా
రెల్లర భావించి తీర్చి నెన్నికకెక్కన్ —
అరుగో ఆయనే 'మా మంచి మేస్టారు'

పర్యవేక్షకులు లేకుండా పరీక్షలు నడపడం సాధ్యమా? విద్యా ప్రమాలు పెరిగి, ఉత్తమ విద్యార్థులు తయారవాలంటే 'కొత్త' బాట కావాలి. ఆ కొత్త బాట వేసిన 'మా మంచి మేస్టారు' గురించి చదవండి! చదివి ఆలోచించండి!

దేశాభివృద్ధికి కావలసింది ఉద్దండ పండితులు మాత్రమే కాదు కాదు కాదు - ఒళ్ళు దాచుకోకుండా నిజాయితీతో శ్రమించే చిత్తశుద్ధికల 'మా మంచి మేస్టర్లు' కావాలి.

డాక్టర్ కొత్త రవీంద్రబాబు సరికొత్త సీరియల్
త్వరలో - అతిత్వరలో - మహాత్వరలో వస్తోంది!